# గొజుమెప్పు

## శివల జగన్నాథరావు

ఆకాశం అంతా నిండుగా మబ్బు పట్టి వుంది. చిటి గాలి స్పర్శ వంటిని జివ్వుజివ్వు మనిపిస్తోంది.

సూట్‌కేసు సర్దుకోవటం ముగించి వరండాలోకి వచ్చిన శ్రీహరి మెడ ఎత్తి నాలుగు పక్కలా చూసి నిట్టూర్చాడు. లోపలి గదిలో నుంచి పిలుపు వచ్చింది. "వస్తున్నాను బాబాయ్" అంటూ లోపలికి వెళ్ళాడు. గదిలో పడక కుర్చీలో చేరగిలబడి చుట్ట కాల్చు కుంటున్న వాసుదేవరావుగారు అడుగుల చప్పుడు విని ముందుకి వంగి అన్నారు.

"అయితే వెళతావంటావ్ వస్తువాట?"

"వెళ్ళక తప్పదు బాబాయ్"

శ్రీహరి మెల్లిగా జవాబిచ్చాడు. వాసుదేవరావుగారు చుట్టని ప్రక్కన విసుగ్గా పడేసి "మొండి. మొండి" అంటూ చేత్తో నుదుటు కొట్టుకున్నారు. శ్రీహరి పెదవుల మీద బాధతో కూడిన చిరునవ్వు మెదిలి మాయమైంది. మొహం తిప్పుకొని 'పిన్ని విష యంలో మొండి వాడిని అనక తప్పటంలేదు బాబాయ్' అని సూట్‌కేసు ఎత్తి పట్టుకుని ద్వారం వేపు నడి చాడు.

వాసుదేవరావుగారి మొహం ఎర్రబడింది. తనలో ఉధృతమౌతోన్న ఆవేశాన్ని బలవంతాన అదిమిపట్టి కంఠంలోకి సౌమ్యతని తెచ్చుకుని "అదక్కడ దించి ఇలా వచ్చికూర్చో శ్రీహరీ! నా మాట విను!" అన్నారు.

"ఎంతసేపూ మీరు చెప్పేది ఒకటే మాట బాబాయ్. అది విని విని విసిగిపోయాను. క్షమించండి. ఇంక వినలేను" అనేసి శ్రీహరి విసురుగా నడుచు కుంటూ వెళ్ళిపోయాడు.

ధుమధుమలాడుతోన్న శ్రీహరి బిగాట్ట చప్పుడు తన వంట్లో వున్న ఒక్కొక్క శక్తిని తాక్కుపోతు న్నట్లవుతుంటే సత్తువని కూడదీసుకుని "నీకు కూడా నేను చులకనయిపోయానురా శ్రీహరీ!" అంటూ చిన్నగా అరిచి పడక కుర్చీలో వెనక్కి వాలి పోయారు వాసుదేవరావుగారు.

*　　*　　*


రైలు కదిలింది.

శ్రీహరి బాబాయిని తలచుకొని నిట్టూర్చాడు. తను చెయ్యకూడని పాపం ఏదో చేస్తున్నాడేమో అనిపించింది ఓ క్షణం అతనికి. బాబాయిని బాధ పెట్టడమే తను చేస్తున్న పాపమా?

శ్రీహరి తల విదిలించుకున్నాడు. 'లేదు. లేదు. తను మూర్ఖుడయి బాబాయిని బాధపెట్టడం లేదు. దుర్మార్గుడయి అతనితో కారణంలేని విరోధం తెచ్చు కోవటం లేదు. పిన్ని గురించి.. ఆవిడ విషయంలో ఏది ధర్మం? ఏది అధర్మం అని బాబాయితో వాదించి, తేల్చాడు. అంతే. అది తను బాబాయిని బాధ పెట్ట డమా?...

శ్రీహరి ఆలోచనలో పడ్డాడు. బాబాయితో తను ఇప్పుడు కాదు. ఎప్పుడూ విరోధపడడు. ఆ సమయం ఎప్పుడూ రాకూడదనే దేవుణ్ణి ప్రార్థిస్తాడు. ఎండలో కంటే బాబాయి తనకి చల్లని నీడ ఇచ్చిన గొడుగు. తను ఆయన వలన పొందిన ఉపకారం తల్చుకున్న ప్రతిమారు గతం కళ్ళకి కట్టకమానదు..విచిత్రమైన పుట్టుక తనది. జన్మ ఇచ్చిన తండ్రి బిడ్డని శత్రు వులా చూస్తాడంటే సాధారణంగా ఎవరూ నమ్మరు. తనని భూమి మీద వదులుతూనే తన తల్లి భూమిలో కలిసిపోవటం తన పాలిట పెద్ద దురదృష్టం. అపు రూపంగా చూసుకుంటున్న భార్య ఉన్నట్టుండి ఈ లోకాన్ని వదిలిపోతే కలిగిన దుఃఖం, ఆ దుఃఖానికి కారకుడుగా కనిపిస్తున్న కొడుకు పట్ల ద్వేషంగా మారిందని అమ్మమ్మ వాళ్ళు అనుకొంటుంటే తెలిసేది. ఆ ద్వేషానికి కొలబద్దలేదు. కళ్ళబడితే తిట్లు, శాపనార్థాలు, చేతికి చిక్కితే ప్రాణం పోయేంత గట్టిగా దెబ్బలు నాన్న నుండి తనకి లభించేవి. ఇలా ఒక పదేళ్ళు ఆ ఇంట్లో యముడు లాంటి నాన్న సమక్షంలో నరకం అనుభవించాడు తను.

ఒకరోజు నాన్నకి వరసకి తమ్ముడైన వాసుదేవరావు గారు ఏదో పని వుండి వచ్చారు. పని మీద ఆయన ఇంట్లో వున్న మూడురోజుల్లో మూడు జన్మల అనుబంధం ఇద్దరి మధ్య ఏర్పడింది. కారణం తను అంతవరకు ఎరగని అభిమానం పితృవాత్సల్యం వాసు దేవరావుగారి నుండి చవిచూడటమే! ఆరోజు ఆయన వెళ్ళిపోవాల్సిన రోజు. ఆ ఉదయం ఎందుకో నాన్న తనని పేముబెత్తంతో కొట్టారు. ఇలాంటి దౌర్భా గ్యుడు తన కళ్ళకి అనునిత్యం అగుపించే కంటే చస్తేనే నయమన్నారు. అదే సమయంలో వాసుదే



"ఏం బాబూ. ఆ కారుగల మనుషులు ఈ ఇంట్లో వుంటున్న వాళ్ళా?" పిన్నికి నెలసరి ఆదాయం అద్దెల మీద వస్తుందని అంచనా వేసుకున్న శ్రీహరి తన అభిప్రాయం నిజమా? కాదా? అని తెలుసుకుందికి అడిగాడు. తోటమాలి శ్రీహరిని నిలువునా చూసి "మీరీ వూరికి కొత్తవారిలా వున్నారు." అన్నాడు. శ్రీహరికి ధోరణి చికాకు కలిగించింది.

"అవును. ఏం?"

"ఏం లేదు బాబూ. వూళ్ళో వీరికి తెలిసినంత మటుకు ఎవరీ ఇంటికి వచ్చినా ఇలా అడుగరు"

"అంటే?"

"ఆ కారులోంచి దిగిన అమ్మాయిగారు సీరసా కున్నట్టు అచ్యుతాంబమ్మ గారింట్లో అద్దెకున్నారు కాదు. ఆయమ్మ కూతురే. ఆమెగారి..."

"నా: ఆ అమ్మాయి భర్త అనుకుంటాను"

తోటమాలి ఇంకా విచిత్రంగా చూశాడు. "మీరె వరో. ఏంటో. ఎలా చెప్పాలో నాకు తెలీదు ఆ కారులో వున్న బాబు ఇయ్యాళకి గడప తొక్కిన వందల మందిలో ఒకరు. వెళ్ళగొట్టింపి వచ్చి వున్నారు. ఈ దగ్గిరూరేనంట"

అర్థమయిందా అన్నట్టు చూశాడు వాడు. శ్రీహరి మొహం ఎర్రబడి నల్లబోయింది. ఒళ్ళంతా చెమటతో తడిసి షర్టు వీపుకి అంటుకుపోయింది. పరీక్షగా వాడి వైపు చూసిన శ్రీహరికి వాడి కళ్ళల్లో సుఖ కవళికల్లో ఏవగింపు అంతర్గతంగా అప్రసన్నత కనిపించక అప్పటికే మెరుపు వుసుగు లాంటి అనుమానం తలెత్తింది తొలి చేస్తుంటే ఆ ఇంట్లోకి నడిచాడు. 'భగవాన్! ఇది అచ్యుతాంబ గారిల్లు అయితే కావచ్చుగాని నా పిన్ని ఇల్లు అవకుండా చెయ్యి!' అనుకొంటూ విశాలమైన వాకిడ దాటి మధ్య వరండాకి అటూ ఇటూ వున్న రెండు గదుల్లో ఏ గదిలోకి వెళ్ళాలో తెలీక అక్కడ నుంచే పిలిచాడు.

"అచ్యుతాంబగారూ!"

"ఎవరు బాబూ?"

కుడిచేతి గదిలో నుంచి ఒక నీరస స్వరం పలికింది. శ్రీహరి గుండె గతుక్కుమంది. తడబడే అడుగులతో అటు నడిచాడు. పెద్దగదిలో సగం మేర ఆక్రమిం చేసుకున్న పట్టెమంచం మీద మొహం వాడిపోయి

# గాజుకుప్పె

వున్న ఒక నడివయసు స్త్రీ పడుకుని వుంది. పిన్ని అనబడే అచ్యుతాంబ ఆవిడ ఔనో, కాదో తెలుసుకుందికి శ్రీహరి పెదిమలు కదిపాడు.

"విజయనగరం నుండి వచ్చాను. వాసుదేవ రావు గారి కొడుకుని"

నడివయసు స్త్రీ చేతుల్లో బత్తాయిపండు వణికింది. జరగబోతున్నది జరిగితే, ఎదురు చూస్తు న్నది లభిస్తే కలిగే సంభ్రమం, సంతోషం ఆవిడ మొహం మీద వసంతం కదలికలో ద్యోతకమయ్యాయి. మెల్లిగా కొద్దిగా ముందుకి జరిగి "రావా నాయనా. ఇలా కూర్చో" అందావిడ వెలిగిపోతున్న మొహంతో

గుండెల్లోంచి ఏదో వెలపరం పుట్టుకొస్తోంటే శ్రీహరి మొహం తిప్పుకున్నాడు. రెండు ప్రశ్నలు రైలు చక్రాల్లాగా అతని మెదడులో దొర్లుతున్నాయి "తను వూహించిందేమిటి? జరుగుతున్న దేమిటి?" పిన్నికి ఈ వూళ్ళో పెద్దమేడ వుందని, అందు మీద వచ్చే అద్దెల రాబడిలో తన అవసరాలకు పోగా మిగిలి నది తనకీ బాబాయికీ పంపుతూందని అనుకున్న తన వూహ తారుమారయింది. పిన్ని సంపాదనంతా అక్రమ పద్ధతిలో గడిస్తూంది—కూతుర్ని అవినీతికి 'ఎర' చేసి!

భగవాన్! ఈ డబ్బుతోనా తను పెరిగింది? తన వ్యక్తిత్వానికో రూపు దిద్దింది ఈ పెట్టుబడితోనా?'

శ్రీహరికి షర్టు లోపల వీపు మీద జందెం చిరచిర లాడింది అరిపాదాల క్రింద అగ్ని పెట్టినట్లువుతుంటే తలెత్తి తేరిపార పిన్నిని చూడటానికి శక్యమవని అతను ఆ ఇంట్లోంచి ఎంత త్వరగా బైటపడదామనే ఆవేగంతో గుమ్మం వేపు నడిచాడు.

"బాబూ!" అచ్యుతాంబ పిల్చింది.

"క్షమించండి. ఇది మా పిన్ని ఇల్లు అనుకొని వచ్చాను. అడ్రసు మారింది. నాకు కావల్సిన వాళ్ళి క్కడ లేరు. వెళ్తాను."

"నా మాట విని వెళ్ళు బాబూ!"

ఉన్నట్టుండి గాద్గదికమైన ఆ కంఠం గుమ్మం దాటబోతున్న శ్రీహరిని నిలిపివేసింది. వెనక్కి తిరిగి చూశాడు. ఆవిడ కళ్ళు అశ్రుసిక్తాలయి వున్నాయి. "నువ్వీ ఇంటికి పొరబాటుగా రాలేదు నాయనా నీకు కావల్సిన వాళ్ళిక్కడ వున్నారు. ఎంత అభిమానాన్నీ, ఆరాటాన్నీ పెట్టుకు వచ్చేవో. నీ ఉత్సాహాన్నంతటినీ అణిచేసింది పిన్ని. ఒక్కసారిలా వచ్చి నేను చెప్పేది విను. నావల్ల నీలో ఏర్పడిన గాయాన్ని కొంచెం ఉపశమింప చెయ్యనివ్వు. అది నా ధర్మం బాబూ. రాయి విసిరిన వాడికి తనవల్ల దెబ్బ తగిలిన వాణ్ణి వూరటపర్చవలసిన విధి వుంది. లేకపోతే వాడు మనిషి అనిపించుకోడు."

పిన్ని మాటలు వింటూ, ఆవిడ భాష్పపూరిత నేత్రాల వంక చూస్తూ మనస్థిమితం తప్పి నిల్చున్న శ్రీహరి మెల్లిగా ఆవిడ మంచం దగ్గిరికి నడిచాడు. తన బలహీనమైన చేత్తో ఆత్రంగా శ్రీహరి చెయ్యి పట్టుకుని నిమురుతూ కొద్దిసేపలా వుండిపోయిన అచ్యుతాంబ స్వాస్థ్యానికి వచ్చి అంది.

"నన్ను చూడటానికి వస్తున్నపుడు ఏం బాబాయి నిన్నేమీ అడ్డలేదా? అయినా అంగీకారం తీసుకు వచ్చేవా, చెప్పు బాబూ?"

శ్రీహరి బిగుసుకుపోయి ఎటో చూస్తూ స్టూలు మీద కూర్చుండిపోయాడు. అచ్యుతాంబ గొణుగు తున్నట్టు అంది "నాకు తెలుసు. వాసుదేవరావుగారు కంఠంలో ప్రాణాలుండగా ఒప్పుకోరు. తన ప్రాణా లన్నీ పెట్టి పెంచుతున్న కొడుకుని ఈ భ్రష్టురాలి దగ్గిరికి పంపటానికి"


శ్రీహరి తలవంచుకున్నాడు.

"ఆ దురదృష్టం నా జన్మలోనే వుంది" అచ్యు తాంబ ఒక్కసారి ముంచికు వస్తున్న శోకాన్ని బిగ పట్టి కళ్ళు తుడుచుకుంది.

"లోకం దృష్టిలో నీచాతినీచంగా చూడబడే వేశ్యకులంలో పుట్టడం నా దురదృష్టం. ఆ కులంలో పుట్టిన వాళ్ళకి తనదైన వ్యక్తిత్వము, కోరికలు, ఇష్టాలువుండవని, అలా వుండడం అనవసరమని అను కునే వాళ్ళలో మా అమ్మ కూడా ఒకర్తి. చదువు కుంటానంటే అభ్యంతరం చెప్పలేదుగాని, వృత్తిలో దించడానికి ఎంత ప్రయత్నమైనా చేసింది. అయితే స్వతహా మొండి మనిషిని అయిన నేను ఆవిణ్ణి ప్రతి ఘటించటానికి నా వ్యక్తిత్వం కాపాడుకుందికి ఒకే ఆయుధం దొరికింది. ఆపూసు ఎత్తినప్పుడల్లా చచ్చిపోతానని బెదిరించేదాన్ని.

ఇంటరులో వాసుదేవరావుగారితో పరిచయ మయింది. నిలువెత్తు రూపం. తేజస్సు నిండిన నేత్రాలు. గాంభీర్యాన్ని సంతరించుకున్న నడవడితో క్లాసులోని వందమందిలో ఒకరుగా ఆయన నన్ను ఆకట్టుకున్నారు. అంతకంటె నన్నాకర్షించినది ఆయన విశాల భావాలు. నా కులం తెలిసి, నాతో స్నేహం చేసి, నన్నా వూబిలోంచి తప్పిస్తానని ప్రమా ణం చేసిన వాసుదేవరావుగారికి కృతజ్ఞురాలినిగా నా సర్వస్వం ఆయనకి అర్పితం చేశాను. తెల్సిన వాళ్ళు, బంధు బలగం పెట్టే ఆరళ్ళతో ఒక నిశ్చ యానికి వచ్చేసిన అమ్మ నన్ను బలవంతపరచటం మొదలు పెట్టింది.

వాళ్ళు నా పట్ల ప్రవర్తిస్తున్న విధం అతి జుగుప్సా కరంగా తోచి ఒకరాత్రి అనుకున్న విధంగా ఇంటి అవతల వేచి వున్న వాసుదేవరావుగారితో వూరు దాటే శాను. ఆ తరవాత కొన్నినెలలు నా డైరీలో రంగు రంగుల కాగితాల మీద పన్నీటి సిరాతో వ్రాసుకోవల్సిన



మధుర ఘడియలు. ఇన్నాళ్ళూ వాసు తన విలువైన పుస్తకాల్నీ వస్తువుల్నీ అమ్ముతూ ఇద్దర్నీ పోషించాడు. నా వంటస్థితి అధ్వాన్నంగామారింది. ఓనాడు వాసు ఓ టెలిగ్రాం చేలపుచ్చుకొని వచ్చి వాళ్ళ నాన్నగారు అర్జంటుగా రమ్మన్నారని రెండురోజుల్లో వస్తానని చెప్పి వెళ్ళాడు. అలా వెళ్ళిన తను ఆ తరవాత మూడు నెలలకి నా మొహం చూశాడు. ఈలోపున నాకు నెలలు నిండటం ధర్మాసుపత్రిలో మగపిల్లవాడిని కనటం వాడు పదిరోజులు నన్ను ఎన్నో కలల్లో తేల్చి చివరికి నీ కలలన్నీ కల్లలే సుమీ!— అన్నట్లు చనిపోవటం జరిగాయి. ఆస్పత్రి నుంచి బైటకొచ్చిన నేను అన్నం నీళ్ళూ లేక చావటానికే నిశ్చయించుకున్నాను గాని అభిమానం పడి అమ్మ గడప ఎక్కలేదు. ఆ స్థితిలో ఒకరోజు రోడ్డు మీద దర్శనమిచ్చాడు వాసు.

అశక్తత, కడుపు మంట, ఉక్రోషం నన్ను మండిపడేటట్లు చేసింది. దిట్టంగా తిట్టాను. నాలాంటి అబలను ఈస్థితికి తెచ్చినందుకు ఇంతకింతా అనుభవిస్తావని శాపం పెట్టాను. తల దించుకుని వెళ్ళిపోయిన వాసు నాలుగు రోజులు పోయాక మళ్ళీ కలిసి ఒక ఉత్తరం చేతికో పెట్టాడు. 'దయచేసి అది చదివైనా తన నిర్దోషిత్వాన్ని గ్రహించ' మని. చదువుతాను గాని ఇక నన్ను కలియక . నీకూ, నాకూ ఏదైనా సంబంధమంటూ వుంటే అది నా బిడ్డ మరణంతోనే తీరిపోయింది. ఇక ఎవరికెవరం ఏమీకాము' అని చెప్పేశాను.

జీవితం మీద విరక్తి పుట్టింది. రైలు పట్టాల కడ్డంగా పడుకోనబోతున్న నన్ను విధి వశాత్తూ ఆ స్టేషన్‌కొచ్చిన మా బంధు వొకాయన రెక్క పట్టుకు లాగేసి ఇంటికి తీసుకువెళ్ళాడు. ఇంట్లో నా వాళ్ళందరి మధ్య కూర్చుని గుండెల్లో బరువు దిగేదాకా ఏడ్చాను. అమ్మ నన్ను మందుమాకులతో ఎప్పటి మనిషిని చేసింది. వాళ్ళకి ఇష్టమైన విధంగా నేను నడచుకొనేనప్పటికీ వాళ్ళు నన్ను పన్నెత్తుమాట అనకపోవటంతో కలిగిన ఆశ్చర్యం, అనుమానం ఓరోజు వాళ్ళు నన్ను గదిలోకి తోసినపుడు తీరిపోయాయి. పెద్ద పులిలా గదిలో కాచుకున్న మార్వాడీ నా చెయ్యి పట్టుకోగానే చెంప చెళ్ళుమనిపించాను. అతను కేకలు వేసి ఇంట్లోంచి అందర్నీ బైటకి వెళ్ళమన్నాడు. అతని కంత హక్కు ఎక్కడి నుంచి వచ్చిందో అడిగే లోపునే మా వాళ్ళు వచ్చి నా నోరు మూసేశారు. అంతవరకు ఇల్లు గడుస్తున్నది మార్వాడీ దయ మీదనే అని, అతనికి ఆగ్రహం కలగకుండా చూసుకో వల్సిందని హితబోధ చేశారు. నన్ను అయోమయ స్థితిలో పడవేసి అతనితో రిక్షాలోకి ఎక్కించారు. సినిమా హాలులో వాసు కనిపించాడు. నేను తప్ప వేరెవ్వరూ లేనట్లు వెంటాడుతున్న అతడిని ఆమాటే అడిగాను. ప్రతిగా వాసు – అగ్నిసాక్షిగా పెళ్ళాడిన భార్యని ఎవరో ఎత్తుకుపోతున్నట్లు అతడికి ఇంకా నా మీద ఏదో హక్కు వున్నట్టు నా వంశాన్ని కులాన్ని ఎత్తిపెట్టి ఎగిరాడు. నేనూ వూరుకోలేదు. అప్పటి నుంచీ అతని మీద కసితీర్చుకుందికే ఆలోచించటంలో నేనెంత నైతికంగా పతనమవుతున్నదీ గ్రహించలేదు. రాబందులు నన్ను పీక్కు తింటున్నాయి. కార్లూ— మేడలూ—డబ్బూ నా చుట్టూ తిరుగుతున్నాయి. మార్వాడీ ఏదో ప్రమాదంలో పోయాడు. అతని వలన పుట్టిన రమణి నా అందాలన్నీ నింపుకుని ఎదిగి వచ్చింది. రమణిని నాలాగా ఈ అడుసులోకి తొయ్యటం నాకెంతమాత్రం ఇష్టంలేదు. అయితే మనం [illegible] అలా [illegible] పోతే వుండవేమో! పరిస్థితుల తాకిడికి తట్టుకోలేక నేనీ అడుసులో ఇరుక్కుపోతే రమణి కావాలన్నట్టు ఈ సాలెగూటిలో చిక్కుకుంది. దానిది తప్పని మందలించటానికి నాకు హక్కు లేకుండా చేసుకున్నాను గనక మౌనంగా మింగివూరుకోవలసివచ్చింది.

పెద్దమనిషిగా సంచరిద్దామని ఇల్లు దాటిన నాకు ఆవేశం తెచ్చిపెట్టిన అనర్థమిది! ఓ నాడు వాసు ఇచ్చి వెళ్ళిన ఉత్తరం జ్ఞప్తికి వచ్చి తీసి చదివాను. అర్జంటుగా రావాల్సిందని టెలిగ్రామిచ్చి రప్పించిన వాసు తలిదండ్రులు అదలించి బెదరించి మెడలు వంచి ఒక పిల్లను కట్టారుట. బోలెడు కట్నమూ, అపరంజిలా కనిపిస్తున్న అమ్మాయీ, పెద్దవాళ్ళ మెప్పుకోళ్ళూ ఇవన్నీ అతనిలోంచి నా రూపాన్నీ వునికినీ తప్పించేశాయి. ఇంటర్ పూర్తి చెయ్యని మధ్యతరగతి వాసుని ఇంత ఐశ్వర్యం వరించడానికి వెనుక కథేమిటో తాళికట్టిన అమ్మాయి నెలతిరగకుండానే చనిపోయినపుడు డాక్టర్లు నెమ్మదిగా ఆమెకు టి బి. అని తేల్చడంతో వెల్లడయింది అతని కుటుంబానికి. ఖిన్నుడైపోయిన వాసు ఇక జన్మలో తన పెళ్ళి ప్రసెత్తవద్దని చెప్పి వచ్చేశాడట. అంతా చెప్పి ఇది నిన్ను పెట్టిన వుసురుకి ప్రతిఫలం అయ్యుంటుం! అని వ్రాశాడు. జరిగిందేమిటో తెలిశాక అంత వరకు ఆ వుత్తరం చూడని నామతి మరపుని నిందించుకున్నాను. ఒక సంగతి! వాసుని నేనెంత ద్వేషించినా అతనంటే ఒక అభిమానం నా మనసులో ఎప్పుడూ వుంది. ఆవేశం దిగజారే సరికి ఆ అభిమానం వెలికి వచ్చింది.

ఒకనాడు విజయనగరం నుంచి వాసు నుండి ఉత్తరం వచ్చింది. మనిషిలోని పిరికితనం, వయసులోని ఉద్రేకం తనని అన్నింటికీ అందరికీ దూరం చేశాయని, చదువు పూర్తవని కారణంగా ఉద్యోగం దొరకక దినం గడవని ఈ సమయంతో తను ఒక పెద్ద ఆశకి పోయానని, నువ్వు నాకు ఒక సహాయం చెయ్యాలని వ్రాస్తూ నిన్ను పెంచుకున్న సంగతి వ్రాశారు. వాసు పెంచుకున్న బిడ్డ నా బిడ్డ కాకపోడు. అతని ఈ ప్రయత్నం అభినందించ తగ్గదే! ఒక తల్లిలేని బిడ్డడిని ఆదుకుని పుత్రుడిగా చెయ్యటం ద్వారా నా డబ్బుకి విలువ వస్తుంది. నా బ్రతుక్కి ఒక అర్థమూ ప్రయోజనమూ వుంటాయన్న ఆశతో అంగీకరించాను.

కాని వాసు నన్నింకా అర్థం చేసుకోలేదు. అతని భయం నాకు తెలుసు. నా డబ్బు నిన్నుకూడా అపవిత్రం చెయ్యదుకాని నా సమక్షం మిమ్మల్ని కళంక పరుస్తుంది. అందుకే ఒక ఉత్తమ పురుషుడిగా నిన్ను తీర్చి దిద్దుతున్న వాసుదేవరావుగారు ఇక్కడికి నిన్ను పంపటానికి వెనుదీశారు. నిన్ను చూడాలనే నా వాంఛ నెరవేరింది. నాకిప్పుడు ఎంతో ఆనందంగా వుంది. ఇక బయల్దేరు బాబూ. మీ బాబాయి నీ కోసం ఎదురు చూస్తుంటారు. ఎన్ని తాకిడులు వచ్చినా తట్టుకుందికి అతనిది నా గుండెలాగా కంచుకోట కాదు. గాజుకుప్పె అంత మృదువైనది. అది అప్పుడే ఒకసారి బీట వేసింది. నీ కోసం మాత్రమే జీవిస్తున్న అతన్ని పది కాలాలపాటు జీవింప చెయ్యి బాబూ. ఇదే నేను కోరేది..."

పిన్ని ఆగింది. శ్రీహరి గభుక్కున వంగి పిన్ని పాదాలకి నమస్కరించి ఆవిడ నుండి సెలవు తీసుకున్నాడు.

బరువైన గుండెంతో తిరిగివస్తున్న శ్రీహరి ఇంటి ముందు గుంపుగా వున్న జనాన్ని కంగారుగా తోసుకుని వెళ్ళి, ద్వారం దగ్గిర అచేతనంగా పడుకుని వున్న బాబాయిని చూస్తూనే అతని గుండెల మీద వాలిపోయాడు, గొల్లుమంటూ.

